RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

మంగళవారం | హైదరాబాద్ | 10.12.2024 www.republichindustan.in

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

## గ్రూప్-2 హాల్ టికెట్లు విడుదల



రిపబ్లిక్ హిందుస్థాన్:


తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2 హాల్ టికెట్లు విడుదలయ్యాయి. గ్రూప్-2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అధికారులు 1368 కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్‌లను TSPSC విడుదల చేసింది. గ్రూప్-2 ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లను https://websitenew.tspsc.gov.in/ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# తెలంగాణ తల్లి విగ్రహం

## పై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమోషన్ స్పీచ్!

**హైదరాబాద్, రిపబ్లిక్ హిందుస్థాన్ డిసెంబర్ 09 :** తెలంగాణ ప్రజలకు ఈరోజు పర్వదినమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన సభలో మాట్లాడు తూ.. 2009 సరిగ్గా ఇదే రోజు తెలంగాణ ఏర్పాటుపై ప్రకటన వచ్చిందని అన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్ష లకు పునాదిరాయి పడిన రోజు అని తెలిపారు. అదేవిధంగా సోనియాగాంధీ 78వ జన్మదినం సందర్భం గా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సోనియా నెరవేర్చాని పేర్కొన్నారు.



తెలంగాణ తల్లి పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి వేరు దేవత వేరు, ఏ తల్లికి కిరీటం ఉండదు దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది ప్రభుత్వం ఆవిష్కరిస్తు న్నది, తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ గ్రామ దేవతకు కిరీటం ఉంటుందా?..

ఈ విషయాన్ని జనాలకు వివరించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమంలో సబ్బండ వర్గాలను నడిపించిన మూర్తి తెలంగాణ తల్లి అని కొనియాడారు. నిరంతరం చైతన్యపరిచి లక్ష్య సాధన వైపు నడిపిన స్ఫూర్తి తెలంగాణ తల్లిదే అని తెలిపారు.

తెలంగాణ తల్లి రూపంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక

2 లో



అదిలాబాద్, రిపబ్లిక్ హిందుస్థాన్ : జిల్లా పాలనాధికారి రాజర్షి షా సోమవారం పట్టణం లోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ డైరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



## మంగళ, శనివారాల్లో సాగర్ - శ్రీశైలం లాంచీలు



నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలానికి ఇకపై వారానికి 2 రోజులు లాంచీలు నడవనున్నాయి.ఈఏడాది నవంబరు లో లాంచీట్రిప్పలను ప్రారంభించి, వారానికి ఒక లాంచీ చొప్పన 800 మందిని శ్రీశైలం తీసుకెళ్లినట్లు పర్యాటక శాఖ తెలిపింది. ఇక నుంచి మంగళ,శనివారాల్లో లాంచీలు నడుపుతామని పేర్కొంది. ఒకవైపు టికెట్ ధర పెద్దలకు రూ.2వేలు, పిల్లలు(12ఏళ్ల లోపు) రూ.1600, 2వైపులా రూ.3,000..రూ.2వేలుగా నిర్ణయించినట్లు స్పష్టం చేసింది.

## డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించే యోచనలో కేంద్ర ప్రభుత్వం

*హైదరాబాద్, రిపబ్లిక్ హిందుస్థాన్ డిసెంబర్ 09:*



*దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయా? త్వరలోనే ప్రజలకు గుడ్ న్యూస్ అందుతుందా? అంటే అవుననే సమాధా నాలు వినిపిస్తున్నాయి ప్రజల ఖర్చుల్లో పెట్రోల్, డీజిల్ కే ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ ధరలు నిత్యం పెరుగు తుండంతో ప్రజా రవాణా కూడా భారంగా మారుతోంది. ఈ క్రమంలోనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి..*

*ప్రజలపై ఆర్థిక ఒత్తిడిని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా సన్నాహాలను ప్రారంభించింది. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురుపై విధిస్తున్న విండ్ ఫాల్ ట్యాక్స్ ను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. దీంతో రానున్న రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని అర్థమౌతోంది. ఈ ధరలు దిగివచ్చే అవకాశం ఎక్కువగా ఉందని నిపుణులు సైతం చెబుతున్నా రు. కాగా ప్రభుత్వం చివరిసారిగా మార్చిలో ఇంధన ధరలను సవరిం చింది. రూ. 2 వరకు తగ్గించింది.... అప్పటి*

2 లో

## మావోయిస్టుల బంద్ తో హై అలర్ట్

ములుగు: మావోయిస్టులు సోమవారం రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. దీంతో ములుగు జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏటూరునాగారం ఏజెన్సీలో పోలీసులు ఆదివాసీ గూడాలు, అడవుల్లో కూంబింగ్ ముమ్మరం చేశారు. పోలీసులు పలు వాహనాలు, లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జీల్లో ఉన్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెంచారు.

## ఆర్‌బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియామకం



హైదరాబాద్, డిసెంబర్ 09 : ప్రస్తుత ఆర్.బి.ఐ గవర్నర్ శక్తి కాంత్ దాస్ స్థానంలో నూతన ఆర్బిఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా పదవి బాధ్యతలు చేపట్టను న్నారు.ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. డిసెంబర్ 10, 2024 తో పదవీకాలం ముగియ నున్న శక్తికాంత దాస్ స్థానం లో మల్హోత్రా బాధ్యతలు స్వీకరించనున్నారు ఆర్‌బీఐ 26వ గవర్నర్‌గా మల్హోత్రా బాధ్యతలు చేపడతారు.


సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్ కు చెందిన 1990 బ్యాచ్ ఐఏస్ అధికారి. వి నేపథ్యంలో నూతన ఆర్.బి.ఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రాకు కీలక బాధ్యతలు అప్పగి స్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది, కాగా రేపటి నుంచిఈ పదవిలో కొనసాగుతారు..

## లక్ష మంది మహిళల సమక్షంలో నేడు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ!

హైదరాబాద్, డిసెంబర్ 09 : తెలంగాణలో ప్రతి ఏటా డిసెంబర్ 9న అవతరణ దినోత్సవం నిర్వహించి జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం గీతాలాపన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, తెలంగాణ రాష్ట్ర ఏర్పా టుకు సంబంధించి తొలి ప్రకటన 2009 డిసెంబర్ 9న వెలుబడిన నేపథ్యంలో ఇదే రోజును పండుగలా నిర్వహించాలని రేవంత్ రెడ్డి, సర్కార్ నిర్ణయించింది, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహావి ష్కరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం సాయంత్రం 6.05 గంటలకు సచివాలయంలో దాదాపు లక్ష మంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

అనంతరం బహిరంగ సభలో పాల్గొ ననున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల నుంచి మహిళా స్వ యం సహాయక సంఘాల సభ్యులను హైదరాబాద్‌కు తీసుకురానున్నారు. లక్ష మంది జనసమీకరణ నేపథ్యంలో సచివాలయం పరిసర ప్రాంతాల ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లించనున్నారు.

విగ్రహావిష్కరణ నుంచి రాత్రి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ



కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహావిష్కరణ, బహిరంగ సభ తరువాత రాత్రి 7.30 గంటలకు ఎన్టీఆర్ మార్గ్ వద్ద డ్రోన్ షో, 8గంటలకు బాణసంచా ప్రదర్శన ఉంటుంది. అనంతరం హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో ప్రముఖ సినీ సంగీత దర్శకుడు తమన్ నేతృత్వంలో మ్యూజికల్ కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోని ప్రధాన ద్వారం ఎదురుగా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

విగ్రహావిష్కరణ నేపథ్యంలో విగ్రహానికి రెండువైపులా

2 లో

# అవినీతి రహిత సమ సమాజ స్థాపనకు నడుం బిగించాలి



**రామకృష్ణపూర్, రిపబ్లిక్ హిందుస్థాన్ డిసెంబర్ 09:**

అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజిలెన్స్, యాంటి కరప్షన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజలింగు మోతే అన్నారు. సోమవారం అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం సందర్భంగా విజిలెన్స్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ విభాగం సోషల్ డిటెక్టివ్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు సురెంధర్ అధ్యక్షతన స్టాప్ కరప్షన్ వాల్ పోస్టర్ ను జిల్లా కేంద్రంలోకౌన్సిల్ చైర్మన్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అవినీతిని పూర్తిస్థాయిలో నిర్మూలించడం సాధ్యమేనని,టెక్నాలజీ అభివృద్ధి చెందుతుండడంతో కొన్ని రంగాల్లో లంచగొండితనం తగ్గింది అని అన్నారు. మరికొన్ని రంగాల్లో అవినీతి కొనసాగుతుందన్నారు.పూర్తిస్థాయిలో టెక్నాలజీ అందుబాటులోకి వస్తే, లంచగొండితనం తగ్గుతుందన్నారు. కొన్ని శాఖల్లో ఇవ్వకుండా పనులు కావడం లేదని, దీన్ని రూపుమాపాలంటే ఆలోచించి సరైన పద్ధతులను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కాగితపు సునీల్, నడిపెల్లి సునీల్ రావు, ఎగుడ తిరుపతి, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి భాగం

***నుంచి ధరలు అలాగే కొనసాగుతు న్నాయి. కాబట్టి ఈ కొత్త తగ్గింపు అంతకంతకూ పెరుగుతున్న ఇంటి, వ్యా పార ఖర్చులను తగ్గించి ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. మరోవైపు పెట్రోల్ పంప్ ఆపరేటర్లకు డీలర్ కమిషన్లను పెంచా లని ప్రభుత్వం, ఆయిల్ కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో చాలా కాలంగా ఉన్న పెట్రోల్ పంప్ ఆపరేటర్ల డిమాండ్ నెరవేరినట్లయ్యింది. చెప్పినట్లుగా డీలర్ల కమిషన్లను ప్రభుత్వం పెంచింది. కాగా నేడు పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పులు లేదు. పెట్రోల్ ధర రూ. 107.46 , డీజిల్ ధర రూ. 95.70 గా ఉంది. కొత్త సంవత్సరం నుండి ఈ ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది.***

మొదటి పేజీ తరువాయి భాగం

**తెలంగాణ తల్లి విగ్రహం పై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమోషన్ స్పీచ్!**

గుర్తింపు

లేదని.. నిండైన రూపాన్ని తీర్చిదిద్ద సచివాలయంలో ఆవిష్కరిస్తున్నామని అన్నారు.

మెడకు కంటె, గుండు పూసలహారం, చెవులకు బుట్టకమ్మలు, ముక్కు పుడక, బంగారు అంచుతో కూడిన చీరతో చాకలి ఐలమ్మ, సమ్మక్క– సారలమ్మ స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపం ఉందని సీఎం పేర్కొన్నారు. కుడి చేతితో జాతికి అభయమిస్తూ.. ఎడమ చేతిలో తెలంగాణలో పండే పంటలతో తల్లి దర్శనమి స్తుందని సీఎం తెలిపారు. చరిత్రకు దర్పంగా వీటన్ని రూపొందించాం, తెలంగాణ

# సైబర్ క్రైమ్ బారిన పడితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలి

## - జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

- **సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.జిల్లా ప్రజలు సైబర్ బారిన పడితే వెంటనే సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని సంప్రదించండి.**
- **సైబర్ క్రైమ్ బాడిన పడకుండా ప్రజలకు ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.**
- **ఈ సంవత్సరం దాదాపు 17 లక్షల వరకు బాధితులకు తిరిగి డబ్బును అందించిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**



**రిపబ్లిక్ హిందుస్థాన్, అదిలాబాద్:** సోమవారం రోజు ఉదయం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు నూతన సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. మొదటగా సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని ప్రారంభానికి విచ్చేసిన జిల్లా ఎస్పీకి ఆదిలాబాద్ సైబర్ డి.ఎస్.పి హసీబుల్ల పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ



మాట్లాడుతూ కార్యాలయాన్ని అత్యధిక సదుపాయాలతో, నూతన పరికరాలను అందజేసి సైబర్ బాధితులకు వెంటనే న్యాయం చేకూరే విధంగా శిక్షణను తీసుకున్న నిష్ణాతులతో సిబ్బందితో కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత దేశంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను వినియోగించుకుంటూ ప్రజలను మోసం చేయడం జరుగుతుందని వాటి బారిన పడకుండా సైబర్ క్రైమ్ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ చైతన్య పరుస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా టోల్ ఫ్రీ సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. డబ్బు పోగొట్టుకున్న వెంటనే ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బును తిరిగి రాబట్టే అవకాశం ఉన్నందున అతి త్వరగా స్పందించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో సైబర్ బారిన పడి నష్టపోయిన 90 మంది బాధితుల రూ 17,62,381/– రూపాయలను తిరిగి వారికి న్యాయశాఖ సహకారంతో అందజేసినట్లు తెలిపారు. సైబర్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఫిర్యాదులనైనా తక్షణమే స్పందిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా శిక్షణను తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వయోవృద్ధులు, ప్రజలు, విద్యార్థులు సైబర్ నేరగాళ్ల చే మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సోషల్ మీడియా ఫ్రాడ్స్, బ్యాంకు ఫ్రాడ్స్, అశ్లీల చిత్రాలను పోస్ట్ చేస్తామంటూ వివిధ రకాలైన పద్ధతులలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటారని వారి చేతిలో మోసపోకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సైబర్ క్రైమ్ వెబ్సైట్ను గాని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, పోలీసు కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరిటెంట్లు సంజీవ్, గంగాధర్, ఇన్స్పెక్టర్లు డి సాయినాథ్, కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్ సైబర్ క్రైమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ బిజెపి అభ్యర్థిగా ఆర్ కృష్ణయ్య

**రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ డిసెంబర్ 09 :** మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్. కృష్ణయ్య, హర్యానా నుంచి రేఖా శర్మ, ఒడిశా నుంచి సుజీత్ కుమార్ పేర్లను ఖరారు చేసింది. బీసీ ఉద్యమ నేత కృష్ణయ్య ఇటీవల వైసీపీకి, రాజ్యసభ స్థానానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ ఆయనకు మరోసారి అవకాశం కల్పించింది. ఇక రాజ్యసభ ఉపఎన్నికల నామినేషన్కు తుదిగడువు రేపటితో ముగియనుంది. కూటమి తరపున రేపు ముగ్గురు నేతల నామినేషన్ వేయనున్నారు. అందులో బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేస్తారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి విజయ వాడ బయల్దేరారు ఆర్. కృష్ణయ్య. రేపు ఉదయం 11 గంటలకు ఆర్ కృష్ణ య్య, బీద మస్తాన్రావు నామినేషన్ వేయనున్నారు.

అటు కూటమి తరపున మూడో అభ్యర్థి విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగు తోంది. సానా సతీష్తో పాటు పలువురి పేర్లు పరిశీలనలో



ఉన్నట్టు తెలుస్తోంది.

సానా సతీష్ విషయంలో కూటమి పార్టీల ఏకాభి ప్రాయ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే హైదరాబాద్లో ఏపీ సీఎం చంద్రబాబును ఆశావహులు కలుస్తుండటం గమనార్హం.

మొదటి పేజీ తరువాయి భాగం

**లక్ష మంది మహిళల సమక్షంలో నేడు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ!**

వేదికలను సిద్ధం చేశారు. ఎడమ వైపు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతి నిధులు కూర్చునేందుకు వీలుగా ఒక వేది కను, మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం మరో వేదికను సిద్ధం చేశారు.

ఈ రెండు వేదికలకు ఎదురుగా అతిథులు, ప్రముఖులతో పాటు మహిళలు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహం పలు వివాదాలు, ఆరోపణల నడుమ సోమవారం ఆవిష్కరణ కాబోతోంది. గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, దొరసాని తరహాలో ఉందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించింది.

ఈ క్రమంలోనే గతేడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహంపై దృష్టి పెట్టిం ది. విగ్రహం ఎలా ఉండాలనే దానిపై సమాలోచనలు జరిపి.. ప్రస్తుత విగ్రహాన్ని రూపొందించారు. అయితే కాంగ్రెస్ ఆవిష్కరించబోయే విగ్రహ నమూనాను విడు దల చేసినప్పటి నుంచి ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది.

అధికార పార్టీ రూపొం దించిన విగ్రహం తెలంగాణ తల్లి కాదని, కాంగ్రెస్ తల్లి అంటూ తీవ్రంగా విమర్శిం చారు. ఇక గత విగ్రహంలో ఉన్నట్లుగా కిరీటం ప్రస్తుత విగ్రహంలో ఎందుకు లేదంటూ కూడా ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న 'ప్రజాపాలన -ప్రజా విజయోత్సవాలు' సోమవారంతో ముగియనున్నాయి.

# ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపు?



**రిపబ్లిక్ హిందుస్థాన్ , న్యూ ఢిల్లీ డిసెంబర్ 09 :** బాంబు పేలుళ్ల బెదిరింపు తో ఢిల్లీలోని రెండు ప్రధాన పాఠశాలల్లో భయాందోళనలు నెలకొన్నాయి. డీపీఎస్ ఆర్కే పురం, పశ్చిమ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూల్‌కి బెదిరింపు ఇమెయిల్‌లు వచ్చాయి.

ఈ మేరకు ఈరోజు ఉదయం 7 గంటల ప్రాంతం లో ఢిల్లీ అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. స్కూల్ యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకుని పిల్లలను వెనక్కి పంపించి అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పాఠశాల ఆవరణలో తనిఖీలు చేపట్టారు. అయితే, ప్రస్తుతం ఎలాంటి పేలుడు పదార్థాన్ని కనుగొన్నట్లు ధృవీకరించబడ లేదు. కానీ.. ఇంకా విచారణ కొనసాగుతోంది.

ఇమెయిల్ పంపిన వారిని గుర్తించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఘట న తర్వాత పాఠశాలల్లో నిఘా పెంచారు. కాగా.. దేశ రాజధానిలో నవంబర్ 28న పేలుడు కలకలం సృష్టించింది. ఢిల్లీలోని ప్రశాంత్ విహార్ ప్రాంతంలో పేలుడు సంభవించింది.

దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అగ్నిమాపక దళం, పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. పేలుడుకు కారణమేమిటనే విషయమై ఆరా తీసింది.

ఆస్తి, ప్రాణ నష్టం గురించి ఇంకా ఎలాంటి సమాచారం లేదు. ఢిల్లీ ఫైర్ సర్వీస్ ప్రకారం.. 28న ఉదయం 11:58 గంటలకు పేలుడు గురించి సమాచారం అందింది. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక

## జాతీయ పంచాయతీ పురస్కార విజేతలకు డిసెంబర్ 11న న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కారం

రిపబ్లిక్ హిందుస్థాన్ , న్యూ ఢిల్లీ : జాతీయ పంచాయతీ పురస్కార విజేతలలో 42 శాతం పంచాయతీల సారథ్యం మహిళలదే ప్రతిష్టాత్మక జాతీయ పంచాయతీ అవార్డులను 2022-2023 సంవత్సరానికి అందుకోబోయేవారి వివరాలను పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అట్టడుగుస్థాయిలో అన్ని వర్గాలవారికీ అందే, దీర్ఘకాలంపాటు నిలిచి ఉండే అభివృద్ధి ప్రక్రియకు ఊతాన్నిచ్చే దిశలో దేశంలోని పంచాయతీ రాజ్ సంస్థలు చేస్తున్న మార్గదర్శక కృషిని, ప్రావీణ్యాన్ని గుర్తించేందుకు ఈ పురస్కారాలు తోడ్పడుతాయి. ఈ నెల 11న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొని అవార్డు విజేతలకు, స్వీకర్తలకు పురస్కారాలను అందజేయనున్నారు.
అట్టడుగు స్థాయిలో పాలన, సమాజ అభివృద్ధి రంగాల్లో విస్తృత శ్రేణిలో విజయాలను సాధించినవారిని వివిధ కేటగిరీల్లో మొత్తం 45 మందిని ఈ సంవత్సరం పురస్కార విజేతలుగా ఎంపిక చేశారు. ఈ కేటగిరీల్లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం, గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయతీ పురస్కారం, కర్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయత్ పురస్కారంలతోపాటు పంచాయత్ క్షమతా నిర్మాణ్ సర్వోత్తమ్ సంస్థాన్ పురస్కార్‌లు ఉన్నాయి. ఈ పురస్కారాలు పేదరికాన్ని తగ్గించడం, ఆరోగ్య సంరక్షణ, బాలల సంక్షేమం, నీరు తగినంత స్థాయిలో లభ్యమయ్యేటట్టు జాగ్రత్తచర్యలు తీసుకోవడం, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామాజిక న్యాయం, మహిళలకు సాధికారిత కల్పన, వాతావరణ స్థిరత్వాన్ని పరిరక్షించడం వంటి కీలక రంగాలలో సాధించిన విజయాలను గుర్తిస్తాయి.

ఈ సంవత్సరం పోటీలో 1.94 లక్షల గ్రామ పంచాయతీలు పాల్గొన్నాయి. అవార్డులను గెలుచుకొన్న 42 పంచాయతీలలో 42 శాతం పంచాయతీలకు మహిళలే నాయకత్వం వహిస్తున్నారు. ఎంపికకు సునిశిత ప్రక్రియను అనుసరించారు. బ్లాకు స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఏర్పాటుచేసిన 5 వివిధ కమిటీలు కొన్ని ప్రధాన రంగాలలో లోకలైజేషన్ ఆఫ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎల్‌ఎస్‌డీజీ)కి అనుగుణంగా పంచాయతీలు కనబరచిన పనితీరును క్షుణ్ణంగా మదింపు చేశారు. పంచాయతీ రాజ్ సంస్థలలో (పీఆర్ఐస్), గ్రామీణ స్థానిక సంస్థలలో (ఆర్ఎల్‌బీ) పోటీ తత్వాన్ని ప్రోత్సహించడంతోపాటు పారదర్శకత్వాన్ని పెంచడానికి పంచాయతీ రాజ్ శాఖ కనబరుస్తున్న అచంచల నిబద్ధతను ఈ ప్రక్రియ ప్రముఖంగా చాటిచెబుతోంది.

అవార్డుల ప్రకటన ఘట్టం పూర్తికావడంతో, పంచాయతీ రాజ్ సంస్థల అభినందనీయ విజయాలను ఒక ఉత్సవంగా నిర్వహించడానికి రంగాన్ని సిద్ధం చేశారు. గ్రామీణ సమాజాలు చైతన్యంతోపాటు ఎలాంటి ప్రతికూల పరిస్థితులకైనా ఎదురొడ్డి నిలవగలిగేటట్లుగా వాటిని తీర్చిదిద్దడంలో పంచాయతీలు పోషించవలసిన పరివర్తనాత్మక పాత్రను ఈ పురస్కారాల ప్రకటన బలపరుస్తున్నది. ఈ పురస్కారాలను ఆయా సంస్థలు అమలుచేసిన అసాధారణ కార్యనిర్వహణకు ఒక గుర్తింపుగా ప్రదానం చేయడంతో పాటు, ఈ అత్యుత్తమ పద్ధతులను అనుసరించేటట్లుగా ఇతర పంచాయతీలకు ప్రేరణను అందించాలనే ఉద్దేశంతో కూడా ఇస్తున్నారు.



ప్రజా ఫిర్యాదులలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 78 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించడం జరిగిందన్నారు.

ఈ గ్రీవెన్స్ లో ఆర్డీవో వినోద్ కుమార్, జడ్పి సీఈఓ జితేందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ గేటు వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

హైదరాబాద్, డిసెంబర్ 09 :



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముందే రగడ రాజుకుంది,అదానీ రేవంత్ దోస్తీ పైన బీఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసన చేపట్టింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ టీ షర్టులతో గన్ పార్క్ నుంచి అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయలుదేరారు. ఢిల్లీలో అదానితో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డికి ఎంత చెప్పినా వినడం లేదు అని మాకు టి షర్ట్లు ఇచ్చి అసెంబ్లీలో నిరసన తెలియజేయమన్నారటూ కేటీఆర్ చురకలు వేశారు. తెలంగాణ తల్లి మాది కాంగ్రెస్ తల్లి నీది అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. బతకమ్మ తీసి చేయి గుర్తు పెట్టిందంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ లోపలికి రానీకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. స్పీకర్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. టీషర్ట్లు తీసివేస్తే లోపలికి అను మతి ఇస్తామని పోలీసులు తెలిపారు. వారితో కేటీఆర్, హరీష్ రావు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ప్రేమోన్మాది?

నంద్యాల జిల్లా: డిసెంబర్ 09

నంద్యాల జిల్లాలో ఆది వారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటు చేసుకుంది. నందికొట్కూరులోని బైరెడ్డి నగర్ కు చెందిన ఇంటర్ విద్యార్థినిపై ప్రేమించలేదనే కారణంతో ప్రేమోన్మాది పెట్రోల్ పోసి నిప్పంటిం చాడు... ఆ తరువాత తాను కూడా నిప్పంటించుకున్నాడు. అయితే, ఈ ఘటనలో బాలిక తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణిం చగా.. ప్రేమోన్మాదికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

స్థానికులు తెలిపిన సమా చారం ప్రకారం.. బైరెడ్డి నగర్ కు చెందిన ఓ విద్యార్థి ని ఇంటర్ చదువుతుంది. కొద్దికాలంగా ఓ యువకుడు ప్రేమపేరుతో విద్యార్థిని వెంటపడుతున్నాడు. అతడి ప్రేమను యువతి అంగీకరించలేదు. దీంతో ఆ యువకుడు నందికొట్కూరు లోని అమ్మమ్మ ఇంట్లో ఉన్న బాలిక సమాచారం తెలుసుకొని ఆదివారం రాత్రి బాలిక నిద్రిస్తున్న సమయంలో ఆమెపై పెట్రోల్ పోసిపోసి నిప్పంటిం చాడు.. ఆ తరువాత తానూ నిప్పంటించుకున్నా డు. అయితే, ఈ ఘటనకు సంబంధించిన విషయాలపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ దారుణ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేపట్టారు.